విదేశీ పర్యటనలో చంద్రబాబు ఏపీ కూటమిలో ముసలం



తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT
The largest telugu daily news paper



మహిళలకు శుభవార్త.. అకౌంట్లలోకి రూ.12,000.. మంత్రి సీతక్క ప్రకటన

4

హైదరాబాద్ 20-01-2024 సోమవారం సంపుటి 1. సంచిక 168
Www.dailyreport Telugu.com

Hyderabad ,Vijayawada, Tirupati, Anantapur, Karimnagar, Suryapet, Sangareddy, Medak ,Siddipet ,Eluru, Kurnool , Warangal

# బస్టాండు, రైల్వే స్టేషన్లలో కిటకిట





## నేటి నుంచి తెరుచుకోనున్న విద్యాసంస్థలు

**డైలీ రిపోర్ట్, తెలంగాణ , ఆంధ్ర:**

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సెలవులు ముగిశాయి. నేటి నుంచి విద్యా సంస్థలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఈ నేపథ్యంలో, సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు వచ్చిన వారు తిరుగు ప్రయాణమవుతున్నారు. దాంతో బస్సులు, రైళ్లు క్రిక్కిరిసిపోతున్నాయి. ఏపీలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పిల్లలకు సంక్రాంతి సెలవులు ముగియడంతో ఆది, సోమ వారాల్లో కుటుంబాలతో పయనమవుతున్నారు.

తిరుగు ప్రయాణమవుతున్న వారితో విజయవాడ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లో రద్దీ విపరీతంగా పెరిగింది. పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ఆర్టీసీ పలు ప్రాంతాలకు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలకు ఆర్టీసీ అదనపు బస్సులు తిప్పుతోంది.ఇవాళ విజయవాడ నుంచి ఆర్టీసీ 133 అదనపు బస్సులు నడుపుతోంది. ఈ స్పెషల్ బస్సుల్లో సాధారణ చార్జీలే వసూలు చేస్తున్నారు. అయితే, ఈ అదనపు బస్సుల్లో అడ్వాన్స్ బుకింగ్ సదుపాయం ఉండదని ఆర్టీసీ స్పష్టం చేసింది.



- నేటి నుంచి తెరుచుకోనున్న విద్యాసంస్థలు
- పిల్లలతో తిరుగు ప్రయాణమవుతున్న కుటుంబాలు
- అదనపు బస్సులు ఏర్పాటు చేసిన ఏపీఎస్ఆర్టీసీ

# రాహుల్ గాంధీ రాజ్యాంగం పై పోరాటం చేస్తున్నారు: కిషన్ రెడ్డి

**డైలీ రిపోర్ట్, హైదరాబాద్:**

తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశాకే రాహుల్ గాంధీ రాష్ట్రానికి రావాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలకు 100 రోజులు ఎప్పుడో పూర్తయ్యాయని, వీటి అమలుపై రాహుల్ గాంధీ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదు... నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సాయం, వృద్ధులు, రైతులు, దళితులకు ఇచ్చిన హామీలపై ఏంచేశారు? ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రేవంత్ రెడ్డి మోసం చేస్తుంటే... ప్రజల దృష్టి మళ్లించేందుకు రాజ్యాంగం పేరిట ఆందోళనలు చేపడుతున్నారు. భారత రాజ్యంపై పోరాటం అంటూ రాహుల్ గాంధీ భారత రాజ్యాంగంపై పోరాటం చేస్తున్నారు. మన దేశంలో అంబేద్కర్ ను, ఆయన రచించిన రాజ్యాంగాన్ని అవమానించిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీనే. అంబేద్కర్ ఎన్నికల్లో ఓడిపోవడానికి కారణమైన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీనే. కానీ, బీజేపీ సర్కారు అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చింది. కాంగ్రెస్ నేతలకు ఎప్పుడూ గాంధీ కుటుంబ భజన తప్ప మరో నేతను గౌరవించే సంస్కృతి లేదు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 సీట్లు ఇచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం" అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.





- ఆరు గ్యారెంటీలు అమలు చేశాకే రాహుల్ రాష్ట్రానికి రావాలన్న కిషన్ రెడ్డి
- ఎన్నికల హామీలపై రేవంత్ మోసం చేస్తున్నారని విమర్శ
- కాంగ్రెస్ నేతలు గాంధీ కుటుంబ భజన చేస్తుంటారని వ్యాఖ్యలు
- రాబోయే రోజుల్లో తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా



# ఏపీలో అమిత్ షా పర్యటన

**డైలీ రిపోర్ట్, విశాఖ :**

కేంద్ర మంత్రి అమిత్ షా ఏపీలో పర్యటిస్తున్నారు. ఇవాళ ఆయన కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇక్కడ నూతనంగా నిర్మించిన ఎన్ఐడీఎం ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా ప్రసంగించారు. తెలుగులో ప్రసంగించలేకపోతున్నందుకు అందరూ తనను క్షమించాలని నవ్వుతూ అన్నారు.

ఎన్నికల్లో చరిత్రాత్మక విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని వెల్లడించారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లవేళలా సహకారం అందిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలుసని, గత ప్రభుత్వం చేసిన విధ్వంసం మానవ విపత్తుకు సంబంధించినదని అన్నారు. ఆ విపత్తు నుంచి రక్షించేందుకు ఎన్డీయే కూటమి వచ్చిందని అమిత్ షా పేర్కొన్నారు.

గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం గురించి చింతించవద్దని... ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుల నాయకత్వంలో ఏపీలో అంతకు మూడింతల ప్రగతి సాధిస్తామని భరోసా ఇచ్చారు. గడచిన ఆర్నెల్లలోనే ఏపీకి రూ.3 లక్షల కోట్ల విలువైన సహకారం అందించామని చెప్పారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.11,440 కోట్ల ప్యాకేజి ప్రకటించామని,ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ముందుకు తీసుకెళతామని చెప్పారు.

ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబుకు ప్రధాని మోదీ అండదండలు ఉన్నాయని స్పష్టం చేశారు. విశాఖలో రూ.2 లక్షల కోట్ల గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు వస్తున్నాయని, విశాఖ రైల్వే జోన్ ను కూడా పట్టాలెక్కించామని అమిత్ షా వెల్లడించారు.

- ఏపీలో అమిత్ షా పర్యటన
- ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు
- ఎన్ఐడీఎం ప్రాంగణానికి ప్రారంభోత్సవం
- ఏపీలో కూటమికి చరిత్రాత్మక విజయం అందించారని వెల్లడి



# సీఎం రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటనలో మరో కీలక ముందడుగు

**డైలీ రిపోర్ట్, సింగపూర్ :**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి టీమ్ సింగపూర్ పర్యటన మంచి ఫలితాలు వస్తున్నాయి. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకొస్తున్నారు. ఆయా కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. తాజాగా హైదరాబాద్‌లో కొత్త ఐటీ పార్క్ ఏర్పాటు చేసేందుకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకొచ్చింది



# దావోస్ బయలుదేరిన ఏపీ సీఎం బాబు

- గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి పయనమైన సీఎం చంద్రబాబు బృందం
- రాత్రి 1.30 గంటలకు ఢిల్లీ నుంచి జ్యూరిచ్ కు ప్రయాణం
- రేపటి నుంచి చంద్రబాబు ఫుల్ బిజీ



**డైలీ రిపోర్ట్, విశాఖ :**

రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటనకు బయలుదేరారు. సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసం నుంచి గన్నవరం ఎయిర్ పోర్టుకు వెళ్లారు. అక్కడి నుంచి దావోస్ వెళ్లే అధికారుల బృందంతో కలిసి ఢిల్లీ చేరుకుంటారు. ఢిల్లీ నుంచి అర్ధరాత్రి 1.30 గంటకు జ్యూరిచ్ పయనం కానున్నారు. రేపు జ్యూరిచ్ లో పలు సమావేశాల్లో సీఎం పాల్గొననున్నారు. జ్యూరిచ్ లో పలువురు పారిశ్రామిక వేత్తలతో భేటీ అవుతారు. తరువాత హయట్ హోటల్ లో తెలుగు పారిశ్రామిక వేత్తలతో జరిగే మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం రోడ్డు మార్గంలో జ్యూరిచ్ నుంచి దావోస్ చేరుకుంటారు. దావోస్ లో జరిగే WEF (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) సదస్సులో పాల్గొంటారు.కాగా, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు వెళుతున్న ముఖ్యమంత్రికి ఎయిర్ పోర్టులో అధికారులు విషెస్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, సీఎంవో అధికారులు సీఎం సర్....ఆల్ ది బెస్ట్ అంటూ విషెస్ చెప్పారు. దావోస్ పర్యటన ఫలవంతం అవ్వాలని, రాష్ట్రానికి పెట్టుబడులు రావాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వారికి ధన్యవాదాలు తెలిపారు.

తెలుగు దినపత్రిక
డైలీ రిపోర్ట్
DAILY REPORT

సోమవారం: 20-01-2025

# రాజకీయం కోసమే పసుపు బోర్డును ప్రకటించారు: కవిత



హైదరాబాద్ బ్యూరో, జనవరి 19 (డైలీ రిపోర్ట్):

రాజకీయం కోసమే పసుపు బోర్డును ప్రకటించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఇందూరులో పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నామని, కానీ ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాత్రం వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ... పసుపు బోర్డు ఏర్పాటుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. దీనిని రాజకీయ కోణంలోనే ప్రకటన చేశారన్నారు. నిజంగా రైతుల కోసమే ఈ నిర్ణయమైతే పసుపు పంటకు మద్దతు ధర ప్రకటించాలన్నారు.ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారన్నారు. పసుపు బోర్డు కోసం బీఆర్ఎస్ పార్టీయే పోరాటం చేసిందన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడే పసుపు బోర్డు కోసం కృషి చేశానన్నారు. నిజామాబాద్‌కు విమానాశ్రయం తీసుకురావాల్సిన బాధ్యత ఎంపీ అర్వింద్‌పై ఉందన్నారు

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



చేవెళ్ల జనవరి 19:(డైలీ రిపోర్ట్):

చేవెళ్ల మండల పరిధి దేవునిఎర్రవల్లి గ్రామంలో ఎంపీ ల్యాడ్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం మాజీ సర్పంచ్, హైదరాబాద్ బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు సామ మాణిక్యరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సామ మాణిక్యరెడ్డి మాట్లాడుతూ... దేవునిఎర్రవల్లి గ్రామంలో 100 శాతం సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించి మండలంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతామన్నారు. సీసీ రోడ్డుకు నిధులు కేటాయించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ ప్రభాకర్, గ్రామస్తులు ఎదిరె శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

# జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




మహబూబాబాద్, జనవరి 19(డైలీ రిపోర్ట్):

రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామ సభల పై ఆదివారం ఐడిఓసి లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో , సీఈఓ పురుషోత్తం ,ఆర్ డి ఓ,తహసీల్దార్ లు , వ్యవసాయ శాఖ అధికారి , సివిల్ సప్లై, ఎంపిడిఒ, వ్యవసాయ అధికారులు,ఎంపీవో లు, లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభ లకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గతంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల మాదిరిగానే 21 నుండి చేపట్టే గ్రామ సభలను నిర్వహించాలని, ప్రతీ రోజు ఒక గ్రామ పంచాయతీ లో మాత్రమే గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేయడం జరుగుతుందని రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఇంకా మిగిలిన ఫీల్డ్ వెరిఫికేషన్ రేపటి లోగా పూర్తి చేయాలి,గ్రామ సభలో కలెక్ట్ చేసేటప్పుడు హెడ్ ఆఫ్ ద ఫ్యామిలి నంబర్, పేర్లు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ అడ్రస్ తీసుకోవాలి. ఎవరిదైనా పేర్లు మిస్ అయితే ప్రజాపాలన మీ సేవ కేంద్రాల లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.రేషన్ కార్డులకు సంబంధించి ప్రతిదీ రిజిష్టర్ లో నమోదు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు.జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరికి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాల కే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డిఓలు గణేష్, కృష్ణవేణి, డిఆర్డిఓ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిహెచ్ఓ మరియన్న, డిస్ఓ ప్రేమ్ కుమార్, డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, వివిధ మండలాల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్లు తహశీల్దార్ లు,ఎం.పి.డి.ఓ.లు, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంక్షేమ సంఘం శంకర్పల్లి మండల 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



శంకర్పల్లి జనవరి 19:(డైలీ రిపోర్ట్):

శంకర్పల్లి మండలం ముదిరాజ్ సంక్షేమ సంఘం 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ శ్రీ కిచ్చన్నపల్లి నారాయణ ముదిరాజ్ గౌరవ అధ్యక్షులు, నీలం మధు ముదిరాజ్ మెదక్ ఎంపీ కంటెస్టెడ్, వాటికి శ్రీహరి ముదిరాజ్ ఎమ్మెల్యే మక్తల్ అందే బాబు ముదిరాజ్ ఎమ్మెల్యే కంటెస్టెడ్ షాద్నగర్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ గార్లచే 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడమైనది ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం శంకర్పల్లి మండల అధ్యక్షులు తలారి మైసయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు మన్నే వెంకటేష్ ముదిరాజ్ మరియు కార్యవర్గం రాములు ముదిరాజ్ శ్రీనివాస్ ముదిరాజ్ పాండు ముదిరాజ్, జంగయ్య ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, తిరుపతి ముదిరాజ్, వెంకట్రామ్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, సుధీర్ ముదిరాజ్, సుధాకర్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్,తలారి యాదగిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
డైలీ రిపోర్ట్
DAILY REPORT

సోమవారం: 20-01-2025

# పేదలకి చట్ట పరిధిలో ఉన్న హక్కులను పరిరక్షించండి

శేరిలింగంపల్లి,డైలీ రిపోర్ట్, జనవరి 19:



నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ లోని సర్వేనెంబర్ 28 సిఆర్పిఎఫ్ సమస్య పరిష్కరించాలని కోరుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జీ రవి కుమార్ యాదవ్ ఆద్వర్యం లో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని కలిసిన మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు మరియు నడిగడ్డ తండ సుభాష్ చంద్రబోస్ నగర్ ఓంకార్ నగర్ కాలనీ వాస్తవ్యులు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి విశ్వేశ్వర్ రెడ్డి సమస్య పరిష్కరించడానికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మియాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు పార్నంది మాణిక్ రావు, నడిగడ్డ తాండ వాస్తవ్యులు నాయిని రత్నకుమార్, రవీందర్ నాయక్, సుభాష్ చంద్రబోస్ నగర్ వాస్తవ్యులు వెంకట్, ఓంకార్ నగర్ కాలనీ వాస్తవ్యులు పత్తి భాషా శివ, కప్పెర జంగయ్య లు పాల్గొన్నారు.

# వ్యాయామంతో ప్రత్యేక ఉత్తేజం - కొండ విజయ్ కుమార్

శేరిలింగంపల్లి,డైలీ రిపోర్ట్, జనవరి 19:

యువత ప్రతి నిత్యం వ్యాయామం చేస్తే రోజువారీ పనుల్లో కొత్త ఉత్తేజం వస్తుందని తెలంగాణ ఓలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి కొండ విజయ్ కుమార్ తెలిపారు. అదివారం వరల్డ్ పవర్ లిఫ్టింగ్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో చందానగర్ హుడాకాలనీలో డి క్రాస్ ఫిట్ నెస్ స్టూడియోస్ లో నిర్వహించిన నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలను కొండ విజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండ విజయ్ మాట్లాడుతూ నగరంలో సరికొత్త హంగులతో జిమ్ లో ఏర్పాటుతో యువతలో శారీరకంగా దృడంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. పవర్ లిఫ్టింగ్ పోటీలు స్నేహ పూర్వక వాతావరణం ఏర్పాటు చేస్తాయని కొండ విజయ్ పేర్కొన్నారు . పోటీల్లో విజేతలకు బహుమతులను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రేఖ, కార్యదర్శి తిరుపతి , ప్రసాద్ , సూనిల్ రాజ్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం
## శంకర్ పల్లి పట్టణ కేంద్రం లో ఎమ్మార్పీఎస్ నాయకుల భేటీ

# -ఎం ఎస్ పి జాతీయ నాయకులు మద్దిలేటి మాదిగ



శంకర్పల్లి జనవరి 19:(డైలీ రిపోర్ట్):

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా గత మూడు దశాబ్దాలు గా అలుపెరుగని పోరాటం చేస్తున్న నేపథ్యంలో మంద కృష్ణ మాదిగ ఇచ్చిన, లక్ష డప్పులు వేయి గొంతుకలు పిలుపు మేరకు ఫిబ్రవరి 7న జరిగే మహా ప్రదర్శనను విజయవంతం చేయడమే లక్ష్యం గా కార్యాచరణ వేగవంతం చేశారు. అందులో భాగంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండ్ల గూడెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం శంకర్ పల్లి స్థానిక అతిథి గృహం నిర్వహించారు. లక్ష డప్పులు వేల గొంతుకలు ప్రదర్శన కు వ్యూహరచనకై సీనియర్ నాయకుల సలహాలు, యువ నాయకుల అభిప్రాయాలు వంటి పలు అంశాలు చర్చించుకుని. ఆచరించాల్సిన కార్యాచరణ రూపొందించారు. ముందుగా జనవరి 28 న మహేశ్వరం లో జరుగబోయే సన్నాహక సమావేశానికి భారీ జనసమీకరణ చేసి మాదిగ జాతి సత్తా ఏంటో నిరూపుద్దామని అందుకొరకు అందరము కలిసి కట్టుగా పని చేయాలని తీర్మానం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి రెడ్డి జిల్లా కోఆర్డినేటర్లు మద్దిలేటి మాదిగ, గట్టగళ్ల ప్రశాంత్ కుమార్ మాదిగ, రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ లు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ సాధించడం కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా మాదిగ సమాజం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేసిందని గుర్తు చేశారు. మూడు దశాబ్దాల పోరాటం ఫలితంగా ఎస్సీ వర్గీకరణ తుది దశకు చేరుకుందని, అంతిమ ఘట్టాన్ని విజయవంతంగా పూర్తి చేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదని అనేకమంది మాల సోదరులు మద్దతు తెలుపుతుండగా, అదే సామాజిక వర్గంలోని కొందరు స్వార్థపరులు సామాజిక న్యాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. వర్గీకరణను వ్యతిరేక శక్తులకు ధన, రాజకీయ మీడియా బలం ఉండడం తో వర్గీకరణను అమల్లోకి తీసుకురాకుండా ప్రభుత్వానికి అడుగడుగునా అడ్డు తగులుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక శక్తులకు మన డప్పులతోనే దీటుగా సమాధానం చెబుదామన్నారు. జనవరి 28 న ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరు డప్పు భుజాన వేసుకొని దండోరా మోగిస్తూ, మహేశ్వరంలో తలపెట్టిన సన్నాహక సమావేశానికి భారీ ఎత్తున తరలిరాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు వన్నెపాగ వంశీ మాదిగ, సీనియర్ నాయకులు ఎం లక్ష్మయ్య, నర్సింలు, కుమార్, శంకర్, సంజీవ, యాదయ్య, ఈశ్వర్, ఎల్లయ్య నర్సింలు మరియు సింగపూర్, జన్వాడ, మోకిలా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మాల మహానాడు నాయకుడు పసుల రామ్మూర్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

## -శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు



శంకర్పల్లి జనవరి 19:(డైలీ రిపోర్ట్):

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పైన భౌతికంగా, వ్యక్తిగతంగా రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడిన మాల మహానాడు నాయకుడు పసుల రామ్మూర్తి పై చర్యలు తీసుకోవాలని శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వరంలో పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్లు మద్దిలేటి మాదిగ, గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, రంగారెడ్డి జిల్లా నాయకులు కాస్యారం శంకర్ రావు మాదిగ లు మాట్లాడుతూ.... మందకృష్ణ మాదిగ పైన భౌతిక దాడులు చేసి కొట్టి చంపమని ప్రజలను రెచ్చగొడుతూ సంఘ విద్రోహ శక్తులలాగా మాల మహానాడు నాయకుడు మాట్లాడటం రాజ్యాంగ విరుద్ధమని, ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన వారిని ఈ దేశం నుండి బహిష్కరించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులను, మేధావులను, ప్రజాస్వామ్య వాదులను తప్పుబడుతూ మాట్లాడడంపై చట్టపరమైన కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని పోలీసు అధికారులను కోరడం జరిగింది.

ఇలాంటి వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోకపోతే జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇలా రెచ్చగొడుతూ ఉన్మాదంతో మాట్లాడే వారిని సభ్య సమాజం గమనిస్తుందని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు వన్నెపాగ వంశీ మాదిగ, మండల అధ్యక్షులు బడ్లగూడెం శ్రీనివాస్, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, నర్సింలు, రాంచందర్, యాదయ్య, భిక్షపతి,శ్రీనివాస్, గొట్టయ్య, నర్సింలు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
డైలీ రిపోర్ట్
DAILY REPORT
సోమవారం 20-01-2025

# ఆర్ఎంపీ లకు స్వీటీ వార్నింగ్ మంత్రి సీతక్క




పబ్లిక్ వద్దకే ప్రజా వైద్యం

ఆర్ఎంపీ లకు ప్రత్యేక సూచనలు ఇచ్చిన మంత్రి సీతక్క

రోగుల దగ్గరకు వెళ్లి బాగోగులను అడిగిన మంత్రి

జిల్లా పోలీసులను అభినందించిన మంత్రి
ముఖ్య అతిధిగా హాజరు అయినా పంచాయితీ రాజ్, గ్రామీణ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క

సహకరించిన ఆసుపత్రి వైద్య బృందాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్




**మహబూబాబాద్ /కొత్తగూడ,జనవరి 19(డైలీ రిపోర్ట్):**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో మంత్రి సీతక్క పాల్గొని మాట్లాడుతూ......
'వైద్యో నారాయణ హరి' వైద్యుడు మనకి కనిపించే నిజమైన దేవుడని పంచాయతీ రాజ్, గ్రామీణ స్త్రీ , శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మారుమూల ప్రాంతాల్లో పోలీసులు వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని, వాతావరణ మార్పుల వల్ల ప్రజలకు కొత్త రోగాలు వస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్లు మనకు పునర్జన్మనిస్తారని, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు భరోసాగా ఉంటామన్నారు,పోలీసులు అంటే ప్రజలకు సేవ చేయాలని, శాంతిభద్రతలను కాపాడాలని అన్నారు.వరదల సమయంలో పోలీసుల సేవలు ఎంతో అభినందనీయం అని అన్నారు.
ఆర్ఎంపీ డాక్టర్లు ముక్కు మొహం తెలియని ఏజెన్సీ ప్రజలను పంపించడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారని,ఆర్ఎంపీలు మీరు ప్రజల కోసం సేవ చేస్తున్నారు కానీ మీకు తెలిసిన, మీకు లాభాలు వచ్చే కార్పొరేట్ హాస్పిటల్ లో చేంజ్ చేయడం వల్ల వారి దగ్గర డబ్బులు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని... అయితే శవాన్ని ఇవ్వడానికి కూడా డబ్బులు అడుగుతున్నారు. ఎంజీఎం నిమ్స్ గాంధీ పాలు గవర్నమెంట్ హాస్పిటల్ కూడా బాగా చూస్తున్నాయి అంత దూరం వెళ్ళలేని ప్రజలకు ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. దూరప్రాంతంలోని వివిధ హాస్పిటల్లకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పేద ప్రజల కోసమే ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు, ఈ వైద్యశిబిరానికి సుమారుగా 1500 మందికి పైగా వచ్చారని మంత్రి సీతక్క అన్నారుఈ వైద్య శిబిరానికి మహబూబాబాద్ వరంగల్ ఖమ్మం జిల్లాల దాదాపుగా 50 మంది డాక్టర్లు వచ్చి వైద్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉంటున్న వారికి ఎప్పటికప్పుడు మోటివేషన్ చేస్తూ గతంలో కొత్తగూడ మండల కేంద్రంలో ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకెన్ ఆధ్వర్యంలో క్రీడాలను నిర్వహించడం జరిగిందని, అలాగే పోలీస్ అంటే ఒక శాంతి భద్రతలే కాకుండా మంచి సేవా దృక్పథంతో ముందడుగు వేస్తూ జిల్లా ఎస్పి గా బాధ్యతలు తీసుకున్న కొద్ది కాలంలోనే ప్రజలను మన్నాలను పొందుతున్న మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ కేకెన్, డిఎస్పి, ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ, పోలీసులను అభినందించారు. అనంతరం శిబిరంలో పాల్గొన్న వారికి మంత్రి స్వయంగా వడ్డించారు.

ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకెన్ మాట్లాడుతూ....
చదువును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని చదువు ద్వారా మాత్రమే ఒక సాధారణ వ్యక్తి ఉన్నత స్థానానికి చేరుతారని తెలిపారు. ప్రజల సమస్యలు, అవసరాల కోసం, భద్రత కోసం జిల్లా పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకే పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని తెలియజేసారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ప్రజా శ్రేయస్సును ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధికి చాలా దూరంగా బ్రతుకుతున్న వారిని అభివృద్ధి మార్గం వైపు పయనించేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తమ గ్రామంలో కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరడమైనది. ఏదైనా సమస్య ఉంటే పోలీసులను సంప్రదించాలని, పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి ప్రజలు తమ ప్రశాంతమైన జీవితాన్ని శాంతియుత వాతావరణంలో గడిపేలాగా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు. చదువు, క్రీడల్లో ప్రతిభ కలిగిన యువకులను ప్రోత్సహించడానికి, పోలీస్ శాఖ అలాగే ప్రభుత్వం తోడుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. గ్రామాల్లోని యువత బాగా చదువుకొని మంచి ఉద్యోగాల్లో చేరి, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని, తమ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. వైద్య సేవలు అందించడానికి వచ్చిన డాక్టర్ల బృందానికి మంత్రి సీతక్క చేతుల మీదుగా శాలువా కప్పి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.
*దేవుడిలా... దిగివచ్చావు... మా..పల్లెకు వెలుగిచ్చావు.. మా..అందరి అండైనిలిచావు.. దండాలయ్యా.. దండాలయ్యా.. మీ..వెంటే మేముంటామయ్యా... అంటూ ఆత్మీయతతో మంత్రి సీతక్క, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ప్లెక్సీకి దండాలు పెట్టిన గిరిజనం.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబురావు, రూరల్ సీఐ సరవయ్య, బయ్యారం సీఐ రవి, డోర్నకల్ సీఐ రాజేష్, ఎస్.బి సీఐ చంద్రమౌళి, గంగారం ఎస్.ఐ రవి కుమార్, కొత్తగూడ ఎస్ఐ కుశ కుమార్,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహబూబాబాద్, నర్సంపేట డాక్టర్స్ బృందం, స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వాల్ క్యాలెండర్ , టేబుల్ క్యాలెండరును ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



**శంకర్పల్లి జనవరి 19:(డైలీ రిపోర్ట్):**

టియుటిఎఫ్ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా శాఖ వాల్ క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి , PACS శంకర్పల్లి డైరెక్టర్ కాడి గారి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్ రెడ్డి గారి చేతుల మీదుగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి డేవిడ్ ఎండి మునీర్ పాషాలు కలసి వారి స్థానిక నివాసం లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ శ్రీ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రంథాలయాలను బలోపేతం చేయడంలో యువత ముందుకు రావాలని , అదేవిధంగా విద్యార్థులకు బాల్యం నుండే గ్రంథాలయాలకు వెళ్లి తమ కావాల్సినటువంటి సమాచారాన్ని సేకరించే విధంగా ప్రోత్సహించాలని అన్నారు .వ్యక్తి యొక్క వ్యక్తిత్వ వికాసంలో విద్య అనేది చాలా కీలకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు . ప్రతి ఒక్కరు పుస్తకాలను పఠించే అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల చదువు కోసం ఎంతగానో కృషి చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు . దేశంలో గొప్ప రాజకీయ నాయకులు మేధావులు గ్రంథాలయాలలోఎన్నో పుస్తకాలు పఠించి జ్ఞానాన్ని సంపాదించి గొప్పవారైనారని అన్నారు . కార్యక్రమంలో శంకర్పల్లి మాజీ ఏఎంసి డైరెక్టర్ మద్ది ప్రశాంత్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కే. నారాయణ జిల్లా కన్వీనర్ ఏ. సుదర్శన్ జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి శంకర్ పల్లి మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంజయ్య శ్రీనివాస్ చారి చేవెళ్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దయానందం శివానందం నాయకులు అనంతయ్య షాబాద్ మండల అధ్యక్షులు సిహెచ్ మొగులయ్య కొందుర్గు మండల నాయకులు నరేందర్ రెడ్డి నాయకులు వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంక్షేమ సంఘం శంకర్పల్లి మండల 2025 క్యాలెండర్ ఆవిష్కరణ





**శంకర్పల్లి జనవరి 19:(డైలీ రిపోర్ట్):**

శంకర్పల్లి మండలం ముదిరాజ్ సంక్షేమ సంఘం 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ శ్రీ కిచ్చన్నపల్లి నారాయణ ముదిరాజ్ గౌరవ అధ్యక్షులు, నీలం మధు ముదిరాజ్ మెదక్ ఎంపీ కంటెస్టెడ్, వాటికి శ్రీహరి ముదిరాజ్ ఎమ్మెల్యే మక్తల్ అందే బాబు ముదిరాజ్ ఎమ్మెల్యే కంటెస్టెడ్ షాద్నగర్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ గార్లచే 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడమైనది ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం శంకర్పల్లి మండల అధ్యక్షులు తలారి మైసయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు మన్నే వెంకటేష్ ముదిరాజ్ మరియు కార్యవర్గం రాములు ముదిరాజ్ శ్రీనివాస్ ముదిరాజ్ పాండు ముదిరాజ్, జంగయ్య ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, తిరుపతి ముదిరాజ్, వెంకట్రామ్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, సుధీర్ ముదిరాజ్, సుధాకర్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్,తలారి యాదగిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

Printed And Published By Bakka Ravinder, on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state, Editor. B. shirisha print code TELTEL.2019/082422, Cell 8501919707